



# తొలి సమయం
దిన పత్రిక
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 259 బుధవారం 12-9-2024 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


## ఈ ఏడాదిలోగా మరో 35వేల ఉద్యోగాల భర్తీ

- పటిష్టంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్
- ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో పాటు..అవినీతి భరతం పట్టాల్సిందే
- నేరస్థులకు పోలీసులంటే వణుకు పుట్టాలి - మూసీ ఆక్రమణలు సమూలంగా తొలగిస్తాం
- పేదలకు మరోచోట డబుల్ ఇళ్లు ఇస్తాం - చెరువుల ఆక్రమణదారులను జైలుకు పంపిస్తాం
- హైడ్రాపై విమర్శలను సహించేది లేదు - ఎస్సైల పాసింగ్ అవుడ్ పరేడ్‌లో సిఎం రేవంత్ ఉద్ఘాటన



**తొలి సమయం హైదరాబాద్,సెప్టెంబర్11:** ప్రభుత్వ ఉద్యోగాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది పూర్తి అయ్యేలోపు మరో 35 వేల ఉద్యోగాలు ఇవ్వాలని ప్రజాపాలన ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రకటించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన రెండు నెలల్లోనే 30వేల పైచిలుకు ఉద్యోగాలను భర్తీ చేశామని గుర్తుచేశారు. బుధవారం తెలంగాణ అకాడమిలో ఎస్సైల పాసింగ్ అవుడ్ పరేడ్‌కు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ... శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్ఐలకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.. ఈ సన్నివేశం మీతో పాటు నాకు కూడా మధుర జ్ఞాపకం అని అన్నారు. హైడ్రా పనితీరు భవిష్యత్ కార్యచరణపై ముఖ్యమంత్రి సంచలన కామెంట్స్ చేశారు. ఆక్రమణదారులను అవసరమైతే జైలుకు పంపించేందుకు కూడా వెనుకాడబోమన్నారు. ముందుగానే మేల్కొంటే మాత్రం మంచిదని సూచించారు. హైదరాబాద్‌లో జరిగిన పోలీస్ అకాడమిలో పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి హైడ్రాపై కొందరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల వల్లే వరదలు వస్తున్నాయని తెలిపారు. వరదలతో పేదల జీవితాలు అతలాకుతలం అవుతున్నాయని అందుకే ప్రక్షాళన చేపట్టినట్టు తెలిపారు. చెరబట్టిన వారి నుంచి హైడ్రాతో చెరువులను విడిపిస్తున్నామన్నారు. అవసరమైతే ఆక్రమణదారులను జైలుకు పంపేందుకూ వెనకాడబోమన్నారు. ఆక్రమించుకున్న చెరువులను స్వచ్ఛందంగా వదులుకోవాలని ఆక్రమణదారులకు ఆఫర్ ఇచ్చారు. లేకపోతే చెరువులలోని అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసి తీరుతామని హెచ్చరించారు. నాలాల ఆక్రమణలను నిరభ్యంతరంగా కూల్చేస్తామన్న రేవంత్... ఆక్రమణలు తొలగించి మూసీని ప్రక్షాళన చేస్తామన్నారు. మూసీ నాలాల్లో ఉన్న శాశ్వత నివాసదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. నివాసితులైన 11వేల మందిలో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుందని భరోసా కల్పించారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నిర్మాణాలను రెగ్యులరైజ్ చేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇకపోతే తెలంగాణ సాధించుకున్న తరువాత విద్యార్థుల్లో, ఉద్యమకారుల్లో , ప్రజల్లో ఎంతో అసంతృప్తిగా ఉందని.. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు తరువాత నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను కొత్తగా నియమించి ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామన్నారు. తెలంగాణలో అవలక్షణాలతో డ్రగ్స్ బానిసలయ్యారన్నారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. పోలీస్ ఉంటే ఉద్యోగం కాదు.. ఇది ఎమోషన్ , బాగోద్వేగం.. డ్రగ్స్ , గంజాయి, సైబర్ క్రైమ్‌పై మీరు బలంగా పని చేస్తారని మీ పై పూర్తి విశ్వాసం ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణాలో పెట్టుబడులు తీసుకురావడంతో పాటు ప్రజల కుల వృత్తులను ఆదుకుంటూ ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. దేశ చరిత్రలోనే 18 వేల కోట్లు రూపాయలు కడుపు కట్టుకొని రైతుల అకౌంట్లలో జమ చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, రుణమాఫీతో రైతన్నల కళ్లల్లో ఆనందం చూస్తున్నామన్నారు. పేదల పట్ల ప్రభుత్వం మానవతా ధోరణితో వ్యవహరిస్తుందని, 11 వేల మంది బాధితులకు రెండు పడక గదుల ఇళ్లు ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ పోలీస్ అకాడేమి నుండి ఈరోజు 547 సబ్ ఇన్స్‌పెక్టర్లు పాసింగ్ అవుట్ పరేడ్ నిర్వహించారు. ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వారిలో 145 మంది మహిళా ఎస్ఐలు, 402 మంది పురుషులు ఉన్నారు. 547 లో 401 మంది సివిల్ ఎస్ఐలు ఉన్నారు. అలాగే 547లో 472 మంది గ్రాడ్యూట్స్, 75 మంది పోస్ట్ గ్రాడ్యూఎట్స్ ఉన్నారు. వీరిలో 248 మంది ఎస్ఐలకు బీ టెక్ బ్యాక్ గ్రౌండ్ ఉంది. పరేడ్ కమాండర్‌గా మహిళా ఎస్ఐ పల్లి బాగ్యశ్రీ వ్యవహరించారు. ట్రైనింగ్ పూర్తిచేసుకున్న వారిలో అత్యధికంగా 26 నుంచి ముప్పై వయసు గల అభ్యర్థులు ఉన్నారు. 283 మంది 26 నుంచి 30 సంవత్సరాల వయసు కలవారు శిక్షణ పొందారు. అలాగే 182 మంది 25 ఏళ్ళ లోపు వయసున్నవారు సబ్ ఇన్స్‌పెక్టర్లుగా శిక్షణ పొందారు. లా అండ అర్డర్ పరిరక్షణలో పోలీసులదే కీలక పాత్ర అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పోలీసులపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందని, పోలీస్ స్కూల్ ఏర్పాటుకు 50 ఎకరాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. డ్రగ్స్ గంజాయిపై పోలీసు సిబ్బంది ఉక్కుపాదం మోపుతున్నామన్నారని ప్రశంసించారు. ప్రజల అవసరాలు తీర్చేవిధంగా కాంగ్రెస్ ప్రజాపాలన చేస్తోందని స్పష్టం చేశారు. గత సర్కార్ హయాంలో టిఎస్ పిఎస్ సిలో లీకేజీలు జరిగాయని, నిరుద్యోగల అసంతృప్తితోనే ప్రజాపాలన వచ్చిందని రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఉద్యోగాల భర్తీ కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రేవంత్ వివరించారు. టిఎస్ సిపిఎస్ పై నిరుద్యోగులకు ఎలాంటి అనుమానాలు లేవని, గతంలో ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూసే పరిస్థితి వచ్చిందని, ప్రస్తుత ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు వరసగా ఇస్తున్నామని వివరించారు.

## ఆసుపత్రుల్లో మందుల కొరత

**వ్యాధులు విజృంభిస్తున్నా చలనం లేదు**

**మండిపడ్డ ఎంపి ఈటెల రాజేందర్**



**నల్గొండ,సెప్టెంబర్11:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరతతో పాటు సిబ్బంది సమస్యలు బాగా ఉన్నాయని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. వీటిపై కాంగ్రెస్ ప్రభుత్వం నోరు మెదపడం లేదని అన్నారు. బుధవారం నల్గొండ బీజేపీ కార్యాలయంలో జరిగిన సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ వరుస వర్షాలతో వైరల్ ఫీవర్స్ వ్యాపిస్తున్నాయని.. గ్రామాలకు వైరస్ పాకుతోంద´న్నారు. రోగులతో ప్రైవేట్ ఆసుపత్రులు కిటకిట లాడుతున్నాయన్నారు. నిరంతరాయంగా వైద్య సిబ్బంది పని చేస్తేనే ప్రజల సమస్యలకు పరిష్కారం ఏర్పడుతుందని తెలిపారు. డయాగ్నస్టిక్ సెంటర్లలో కిట్స్ కొరత ఉందన్నారు. ప్రభుత్వం ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మెడికల్ కళాశాలల్లో టీచింగ్ స్టాఫ్ పూర్తిగా లేరన్నారు. మెడికల్ కాలేజ్ టీచింగ్ హాస్పిటల్స్‌లో పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు.ప్రజా స్వామ్యం లో కట్టడాలు కూలగొట్ట డానికి ఓ పద్ధతి ఉంటుం దన్నారు. అన్ని రంగాల్లో ఇచ్చిన హామీలపై అతి తక్కువ కాలంలో విఫలమైన ప్రభుత్వం కాంగ్రెస్ అని విమర్శించారు. కేసీఆర్ అహంకారం గురించి తెలుసు కోవడానికి ఆరేళ్ళు పట్టిందన్నారు. కాంట్రాక్ట ర్లకు మూడేళ్లుగా బిల్లులు ఇవ్వడం లేదని. పైరవీలు చేసుకునే పరిస్థితి వచ్చిం దని ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు చేశారు.

## కెసిఆర్ అవినీతిపై కాంగ్రెస్ మౌనం

**బిజెపి అధికారంలో ఉంటే అంకుశం దింపేది**

**కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు**

**తొలి సమయం రంగారెడ్డి,సెప్టెంబర్11:** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అవినీతి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉదాసీనంగా ఉంటోందని సిఎం రేవంత్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో వేయడం సీఎం రేవంత్ రెడ్డికి సాధ్యం కావడం లేదన్నారు. కేసీఆర్ ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడుకుని వచ్చారన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే కేసీఆర్ అంతు చూసేటోళ్లమని అన్నారు. అంకుశం సినిమాలో రాంరెడ్డికి పట్టిన గతే కేసీఆర్ కుటుంబానికి పట్టేదన్నారు. కేసీఆరే దశమ గ్రహం... నవగ్రహాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

## హిమాచల్‌లో గంజాయి సాగు నిర్ణయం

**ఇంతకన్నా సిగ్గుచేటు మరోటి ఉండదు**

**కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్**



**హైదరాబాద్,సెప్టెంబర్11:** హిమాచల్ ప్రదేశ్‌లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ.. గ్యారంటీలు అంటూ ప్రజలపై పథకాల వర్షం కురిపించింది. తీరా ఎన్నికల్లో గెలిచాక.. ఆర్థిక నష్టాల కారణంగా హామీలను తీర్చడం భారంగా మారింది.. దీంతో హిమాచల్ లోని కాంగ్రెస్ సర్కార్ గంజాయి సాగుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. గంజాయి సాగు ద్వారా ఏడాదికి రూ.2000 కోట్లు సమకూరుతాయని అంచనా వేసింది.. హిమాచల్ ప్రదేశ్‌లో గంజాయి సాగు చేయాలన్న నిర్ణయంపై శాసనసభలో చర్చ నిర్వహించింది. కమిటీ నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవ ఆమోదం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నిర్ణయంపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేస్తూ ట్వీట్ చేశారు. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం నియంత్రిత పద్ధతిలో గంజాయిసాగు చేయాలని నిర్ణయించడాన్ని తప్పుబట్టారు. గ్యారెంటీలు అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలతో గంజాయి సాగు చేయించేందుకు సిద్ధపడటం సరికాదన్నారు. ఇంతకన్నా సిగ్గుమాలిన చర్య ఇంకోటి ఉండదని దుయ్యబట్టారు. గ్యారంటీలు అమలు చేయలేక గంజాయి సాగు చేయమంటారా?.. ఇది మీ పార్టీ జాతీయ విధానమా అంటూ ట్విటర్ వేదికగా కేటీఆర్.. రాహుల్ గాంధీని ప్రశ్నించారు. ముందుగా.. గంజాయి సాగు చేయాలని నిర్ణయించిన తర్వాత.. రెవెన్యూ శాఖ మంత్రి జగత్ సింగ్ నేగి నేతృత్వంలో శాస్త్రవేత్తలు, ఉద్యానవన నిపుణులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పీకర్ ఒక కమిటీని ఏర్పాటు చేశారు. తాజాగా, కమిటీ నివేదిక శాసనసభలో ప్రవేశపెట్టగా ఏకగ్రీవ ఆమోదం పొందింది. దీనికి ప్రతిపక్ష బీజేపీ సభ్యులు కూడా మద్దతు ఇవ్వడం విశేషం.. అయితే, ఇదే విషయాన్నిఃఖా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తప్పుబట్టారు. ఇదేనా మీ పార్టీ జాతీయ విధానమా అంటూ ట్విటర్ వేదికగా రాహుల్ గాంధీని ప్రశ్నించారు కేటీఆర్..

## 17న తెలంగాణ విమోచన దినోత్సవం

**ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహణ**

**ప్రకటన విడుదల చేసిన ప్రభుత్వం**

**హైదరాబాద్,సెప్టెంబర్11:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తామని ప్రకటన చేసింది. నిజాం రాజు కబంధ హస్తాల నుంచి తెలంగాణ రాష్ట్రానికి 1948 సెప్టెంబర్ 17వ తేదీన విమోచనం కలిగింది. ఆ రోజు నుంచి తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించేవారు. ఒక్కో ప్రభుత్వ హయాంలో ఒక్కో పేరుతో నిర్వహించేవారు. విలీనం అని ఒకరు, విమోచనం ఇంకొకరు.. విద్రోహ దినం అని రకరకాల పేర్లతో పిలిచే వారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమైక్యత దినోత్సవంగా నిర్వహించింది. ప్రజా పాలన దినోత్సవంగా 17వ తేదీన నిర్వహిస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటన చేసింది. ఆ రోజున మంత్రులు, ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. 32 జిల్లాల్లో అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనే నేతల పేర్లను విడుదల చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థల ఆఫీసులు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేయాలి. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. తెలంగాణ రాష్ట్రంలో 1945లో రైతుల తిరుగుబాటు పక్రియ మొదలైంది. వెట్టి చాకిరీ, భగీలా, లెవీ విధానం, జాగీర్దార్లపై తిరుగుబాటు ప్రారంభమైంది. 1947లో భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. తెలంగాణ మాత్రం నిజాం పాలనలో మగ్గుతోంది. బ్రిటిష్ ఇండియాలో ఉన్న భూభాగాన్ని మాత్రమే బ్రిటిష్ వారు అప్పగించారు. సంస్థానాలు దేశంలో కలవాలా లేదా అనే నిర్ణయాన్ని వాటికే వదిలేశారు.

## తెలుగు రాష్ట్రాల్లో వరదనష్టంపై నివేదిక

**నివేదికను అమిత్‌షాకు అందించిన శివరాజ్**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్11:** తెలుగు రాష్ట్రాల్లో జరిగిన వరద నష్టాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వివరించారు. బుధవారం న్యూడిల్లీలో వరద నష్టానికి సంబంధించిన ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షాకు వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అందజేశారు. ఈ విషయాన్ని మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. ఎడ తెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో తెలుగు రాష్ట్రాల్లో వరద నీరు పోటెత్తింది. దీంతో తెలంగాణలోని ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి కృష్ణా జిల్లా అతలాకుతలమయ్యాయి. దీంతో ఆ యా జిల్లాలోని పలు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకున్నాయి. పదుల సంఖ్యలో మరణాలు సంభవించాయి. వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు.

## వరదలతో రాష్ట్రంలో అపార నష్టం

**- ప్రభుత్వం అప్రమత్తతో నష్ట నివారణ - కేంద్రబృందానికి వివరించిన సిఎస్ శాంతికుమారి**




**తొలి సమయం హైదరాబాద్,సెప్టెంబర్11:** ఇటీవలి వరదలకు తెలంగాణలోని పలు ప్రభావిత ప్రాంతాలలో సంభవించిన వరద నష్టాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కేంద్ర బృందానికి నివేదించారు. కల్నల్ కెపి సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల కేంద్ర బృందం బుధవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులతో చర్చలు జరిపింది. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా సంభవించిన అపారమైన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందం రాష్ట్ర పర్యటనకు వచ్చింది. అతి తక్కువ సమయంలో వాతావరణ శాఖ అందించిన హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకోవడం వలన ప్రాణనష్టం తగ్గించగలిగామని సిఎస్ తెలియజేశారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు క్రమం తప్పకుండా పరిస్థితిని సమీక్షించి, వరద, పునరావాస, సహాయక చర్యలను పర్యవేక్షించారని సి.ఎస్ కేంద్ర బృందానికి తెలియ జేశారు. సహాయక చర్యలు చేపట్టేందుకు ఉపముఖ్యమంత్రితో పాటు మరో ఇద్దరు రాష్ట్ర మంత్రులు హుటాహుటిన ఖమ్మం చేరుకొని సహాయక కార్యక్రమాలను వేగవంతం చేశారని, ఆయా జిల్లాల్లో అధికార యంత్రాంగానికి వరద సహాయం, పునరావాస కార్యక్రమాలకు సంబంధించి నిధులు వెంటనే విడుదల చేశామని సి.ఎస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలను అందించడానికి వీలుగా మార్గదర్శకాలను ఉదారంగా రూపొందించాలని సి.ఎస్ కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యల్లో పాల్గొనేందుకు ఎన్‌డిఆర్ఎఫ్‌తో సమానంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సి.ఎస్ తెలియజేశారు. ప్రత్యేక బృందాలకు శిక్షణ, ఇతర లాజిస్టిక్స్ ఏర్పాట్లలో ఔఆఓం మద్దతు కావాలని సి.ఎస్ కేంద్ర బృందాన్ని కోరారు.




# చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

**- 4000 మంది కమ్యూనిస్టు అమరుల త్యాగ ఫలితం నేటి తెలంగాణ - సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్**







**తొలి సమయం సిద్దిపేట సెప్టెంబర్ 11**

భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని, ఆ పోరాటాన్ని హిందూ ముస్లిం ల మధ్య జరిగిన గొడవగా బిజెపి పార్టీ వక్రీకరిస్తుందని,4000 మంది కమ్యూనిస్ట్ అమరుల రక్తతర్పణంతో నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ కు విముక్తి కలిగిందని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు..బుధవారం రోజునతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవాల సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని రైతాంగ సాయుధ పోరాట అమరుడు సిద్దిపేట మొట్టమొదటి ఎమ్మెల్యే ఎడ్ల గురువారెడ్డి గారి విగ్రహానికి మంద పవన్ పూలమాలవేసి వార్షికోత్సవాలను ప్రారంభించడం జరిగింది... సిద్దిపేట కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్లో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ గాంభీరపు రామయ్య గారిని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ గారు, సాయుధ పోరాట యోధుడు గాంభీరపు రామయ్య మాట్లాడుతూ బ్రిటిష్ ముష్కరుల పాలన నుండి భారతదేశానికి ఆగస్టు 15 1947 న స్వాతంత్ర్యం వచ్చిన తెలంగాణను నిజాం నవాబు తమ ఆధీనంలో పెట్టుకుని హైదరాబాద్ ప్రత్యేక దేశంగా పాలన సాగిస్తూ దొరలు,దేశముఖ్ లు,జమిందార్ లు,జాగిర్దార్ లను,రజాకార్ల తో తెలంగాణ ప్రజలను పన్నుల రూపాల్లో, చిత్రహింసలకు గురి చేస్తున్న రోజుల్లో బద్ధం ఎల్లారెడ్డి,రావి నారాయణ రెడ్డి,మాక్దూమ్ మోహినోద్దిను,అనభేరి ప్రభాకర్ రావు తదితర కమ్యూనిస్ట్ నాయకులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంకు పిలుపునిచ్చి ప్రజల చేత బందుకులు పట్టించి నిజాం పాలనకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం బీకర పోరాటం నిర్వహించారన్నారు..భారత కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వం లో 4000 మంది అమరుల ప్రాణత్యాగంతో నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు స్వాతంత్రం సిద్ధించిందని అన్నారు..,కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, కొన్ని పార్టీలు ఈ చరిత్ర ను వక్రీకరిస్తున్నాయని,హిందూ ముస్లిం ల గోడవగా,వల్లభాయ్ పటేల్ సైనిక చర్య తో భారత దేశంలో హైదరాబాద్ ను విలీనం చేసారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు..తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న అమరులను స్మరించుకుంటూ వారి యొక్క పోరాట స్ఫూర్తితో యువ కమ్యూనిస్టులు పాలక ప్రభుత్వాల విధానాలపైన పోరాటాలు నిర్వహించాలని అన్నారు..ఈ కార్యక్రమంలో పార్టీ,ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గజాభీమకర్ బన్సీలాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టపురం లక్ష్మణ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్ల మల్లేశం,కర్ణాల చంద్రం,జేరిపోతుల జనార్దన్,సంగెం మధు,రామగళ్ల నరేష్,మిట్టపల్లి సుధాకర్, కుడిక్యాల బాలమోహన్, భిక్షపతి హేమంత్, రాజేందర్,శ్రావణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్కే వెంకటేష్‌కు సన్మానం

**మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్**




**తొలి సమయం ఎల్కతుర్తి సెప్టెంబర్ 11**

ఇటీవల ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు హనుమకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల కార్ వెంకటేష్ ను ఈ సందర్భంలో బోయిన్పల్లి వినోద్ కుమార్ వెంకట్ ను తమ నివాసంలో పిలిపించుకొని ఎల్కతుర్తి మండలంలోని జగన్నాథ్ పూర్ గ్రామంలో హెడ్మాస్టర్ గా విధులు నిర్వహిస్తూ హనుమకొండ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైన సందర్భంగా శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంలో వినోద్ కుమార్ మాట్లాడుతూ వెంకట్ అతి తక్కువ కాలంలో పేద ,బడుగు ,బలహీన వర్గాల విద్యార్థులకు చేయూతనందిస్తూ పరిశుభ్రత ,పరిరక్షణ , మొక్కల పెంపకం పరిసరాల వినియోగం , అవసరాలు తీర్చి పర్యావరణం రక్షించబడి, కాలుష్యం నియంత్రించడంతో తో పాటుగా చక్కని విద్యను అందిస్తూ ,విద్యార్థుల యొక్క ప్రగతికి మార్గదర్శకాలు రూపొందిస్తూ వారి ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థుల యొక్క నమోదు శాతాన్ని పెంపొందించేందుకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు కరాటే వంటి ఆత్మరక్షణ సామర్థ్యాన్ని పిల్లలలో పెంపొందించడం విశేషం అని కొనియాడారు. ఈ క్రమంలో ఆర్కే వెంకట్ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క నమోదుకు ప్రణాళికలు రూపొందిస్తూ ఎలుకతుర్తి మండలానికి మంచి దిశా నిర్దేశకుడుగా వుండి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కొరకు నిరంతరం విశేషమైన సేవలు తన జీవిత కాలానికి అందించేందుకు రెడీగా ఉన్నానని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్నిట్లో తప్పకుండా కరాటే వంటి ఆటలు ,పాటలు వంటి మానసిక ఆరోగ్యం పెంపొందించే కార్యక్రమాలు ఉండాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తాను చదువుకున్న కాలంలో ఆటలకు సరియైన విలువ ఉండేదని ప్రస్తుతము ఆటలకు సరైన విలువలు లేవని ఆందోళన చెందారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి ప్రైమరీ స్కూల్ నుండి కళాశాల స్థాయివరకు ఒక ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ యొక్క అవసరం తప్పకుండా ఉంటుందని వారు ప్రభుత్వాన్ని కోరారు. గ్రామీణ ప్రభుత్వ పాఠశాలల నుండి జిల్లా, రాష్ట్ర ,అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుల ఉత్పత్తుల కేంద్రాలుగా పాఠశాలలు ఉంటాయని వారు పేర్కొన్నారు. తాను చిన్నతనంలో నేర్చుకున్న అన్ని రకాల ఆటలను తమ విద్యార్థులకు నేర్పించడంలో తనకు చాలా ఆనందం ఉన్నదని వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఉపాధ్యాయుల యొక్క వృత్తిరీత్యా ఉన్నటువంటి వివిధ రకాలైన సమస్యల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా ఉన్నదని వ్యక్తం చేశారు . గత ప్రభుత్వం పదివేల ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ పోస్టులు , స్కూల్ అసిస్టెంట్ పోస్టులు మంజూరు చేస్తానని ఇచ్చిన హామీని కొత్త ప్రభుత్వం మాటలతో కాకుండా చేతలతో ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని తప్పకుండా నెరవేర్చి సీనియర్ ఎస్‌జిటి ఉపాధ్యాయులకు తగు న్యాయం చేయాలని కోరారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ప్రభుత్వ ఉద్యోగుల ,ఉపాధ్యాయుల యొక్క ఆర్థిక స్థితిగతులు ,సామాజిక భద్రత వంటి అంశాలు నెరవేరలేదని వాపోయారు .వెంటనే ప్రతినెల ఎస్జీటీ ఉపాధ్యాయులకు కానీ స్థాయికి సంబంధించిన అన్ని రకాల పోస్టులను ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సవినయంగా మనవి చేశారు. పెండింగులోఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని , కొత్త పి ఆర్ సి ని అమలు చేయాలని ,పాత పెన్షన్ విధానము పునరుద్ధరించాలని ,కామన్ సర్వీస్ రూల్స్ రూపొందించాలని, రాబోవు టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్లో ఎస్ జి టి ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫారస్ చేయాలని రేవంత్ రెడ్డిని కోరారు. పాఠశాలలకు సంబంధించిన అన్ని యజమాన్యాలకు ఓటు హక్కు కలిగి ఉండి కేవలం ఎస్జిటి ఉపాధ్యాయులకు ఓటు హక్కు లేకపోవడం అనేది చాలా విచారకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్ జి టి ఉపాధ్యాయులకు టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్లో ఓటు హక్కు అనే అంశం తెలంగాణ రాష్ట్రంలోని పార్లమెంటు సభ్యులు పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో చర్చించి ఆమోదించాలని అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు.

# వరద బాధితులందరినీ ఆదుకుంటాం

**- 17లోగా అందరికీ పరిహారం అందచేస్తాం - ఒక్కో కుటుంబానికి పదివేల పరిహారం అందిస్తాం**

**- పంట నష్టం కింద హెక్టార్‌కు 25వేల అందచేస్తాం - వరద ప్రాంతాల్లో పర్యటించిన సిఎం చంద్రబాబు**



**తొలి సమయం కాకినాడ,సెప్టెంబర్11:** వరదల వల్ల దెబ్బతిన్న ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని, ఈ నెల 17వ తేదీలోపు బాధితులకు పరిహారం అందిస్తామని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రతి కుటుంబానికి 10 వేలు ఆర్థిక సాయం చేస్తామని, బట్టలు కూడా ఇస్తామని ప్రకటించారు. పంట నష్టం జరిగిన ప్రాంతాల్లో హెక్టార్‌కు రూ.25 వేలు నష్ట పరిహారం ఇస్తామన్నారు. నష్టపోయిన వారికి ప్రభుత్వం కొత్త ఇల్లు కట్టి ఇస్తుందన్నారు. కాకినాడ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. కిర్లంపూడి మండలం రాజుపాలెం సచివాలయం దగ్గర గ్రామస్థులతో సీఎం మాట్లాడారు. ఏలేరు వరద ముంపు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏలేరుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్షలు చేస్తున్నారని.. వరద బాధితులను ఎంత వరకు ఆదుకోగలమో అంతవరకు ఆదుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. ఏలేరుకి 47 వేలు క్యూసెక్కుల నీళ్లు ఒక్క సారిగా వచ్చాయన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఈ ఇబ్బందులు వచ్చాయని, ఇచ్చిన డబ్బులు ఖర్చు పెట్టలేదని సీఎం మండిపడ్డారు. ఏలేరు కాలువ ఆధునికీకరణ బాధ్యత ఏన్డీఏ ప్రభుత్వానిదని ఆయన హామీ ఇచ్చారు. 65 వేలు హెక్టార్లలో పంట నష్టం జరిగిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. పనికిమాలిన వ్యక్తి రాష్ట్రంలో ప్రతి పక్షంలో ఉన్నాడని ఆయన విమర్శించారు. శ్రీకాకుళం నుంచి గుంటూరు వరకు రెండు సీట్లు ఇచ్చారని వ్యాఖ్యానించారు. ప్రకాశం బ్యారేజ్‌ను కూల్చడానికి ప్రయత్నం చేశాడని, రెండున్నర లక్షల కుటుంబాలకు అన్యాయము చేశారంటూ ఆరోపించారు. ఇబ్బందులు ఉంటే చెప్పాలని కరెక్ట్ చేసుకుంటామని ప్రజలకు సూచించారు. త్వరలో ఒక యాప్ వస్తుంది.. మీ ఇబ్బందులు ఉంటే మాకు చెప్పండి అంటూ తెలిపారు.

## 18మంది యువతీ యువకుల అరెస్ట్

హైదరాబాద్,సెప్టెంబర్11: హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ గెస్ట్‌హౌస్‌లో రేవ్ పార్టీని మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు భగ్నం చేశారు. 18 మంది యువతీయువకులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ప్రభుత్వ, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, సినీరంగానికి చెందిన వారు ఉన్నారు. నిందితుల నుంచి గంజాయి ప్యాకెట్లు, ఇ-సిగరెట్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సిఎం రేవంత్‌కు పోలీసుల విరాళం అందచేత

**హైదరాబాద్,సెప్టెంబర్11:** తెలంగాణలో వరద బాధితుల సహాయార్థం పోలీసులు ఒకరోజు జీతాన్ని విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు రూ.11.06 కోట్లు ఇచ్చారు. ఇందుకు సంబంధించిన చెక్కును సీఎం రేవంత్‌రెడ్డికి డీజీపీ జితేందర్ అందజేశారు. తెలంగాణ పోలీసు అకాడమీలో పాసింగ్ అవుట్ పరేడ్‌కు ముఖ్య అతిథిగా హాజరైన సీఎంకు చెక్కు ఇచ్చారు.

# వరద భాదితులకు ఆర్ధిక సహాయం




**తొలి సమయం చర్ల సెప్టెంబర్ 11**

ఇటీవల కురిసిన భారీ వర్షాల, వరదల నేపథ్యంలో ఖమ్మం వరద బాధితుల సహాయార్థం స్థానిక రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఇటు వైద్య రంగంలోనూ అటు విద్యారంగంలోనే కాకుండా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న డిఎన్ కుమార్ గారిని అభినందిస్తూ వారిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు.. అకాల వర్షాలతో వరదలతో ఎంతోమంది నిరాశ్రయులయ్యారని,వారిని ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.... అనంతరం పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు అలాగే పాఠశాలకు అతిథులుగా విచ్చేసిన తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఈదయ్య లు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం సీనియర్ అధ్యాపకులు వారిని ఘనంగా సన్మానించడం జరిగింది . అనంతరం రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం అధ్యాపక బృందం వెంకట్రావు గారి చేతుల మీదుగా స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్ కు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం వైస్ ప్రిన్సిపల్ ఎంవిఎల్ నరసింహారావు, సీనియర్ ఉపాధ్యాయులు జిపి రామారావు, బి క్రాంతి కుమార్, బోసు బాబు, ప్రదీప్ కుమార్, సునీత, ఉస్మాన్, పద్మ, రమాదేవి, చైతన్య శ్రీ, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల వల్ల కలిగిన నష్ట వివరాలను వెంటనే సమర్పించండి

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**తొలి సమయం హన్మకొండ సెప్టెంబర్ 11**



ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన జరిగిన నష్టానికి సంబంధించిన వివరా లను వెంటనే సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులతో భారీ వర్షాల వలన కలిగిన నష్టం అంచనాల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులను భారీ వర్షాల వల్ల జరిగిన నష్టానికి సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాకు రూ.3 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. వర్షాల వల్ల కలిగిన నష్టానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఈ నిధులను వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు జరిగిన నష్టం వివరాలు, ఏ ఏ పనులకు ఎన్ని నిధులు అవసరమో తగిన ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని కోరారు. నష్టం జరిగిన ప్రాంతాలలో త్వరగా పనులను ప్రారంభించి వాటిని పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, డీఈవో వాసంతి, జిల్లా పశుసంవర్ధక శాఖ జెడి వెంకట్ నారాయణ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఈఈ రాజయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పట్టణాలకు తరలుతున్నారు
## తెలంగాణలో ఊర్లు ఖాళీ

**హైద్రాబాద్,సెప్టెంబర్ 11**

పల్లెటూరు అంటేనే పచ్చని చెట్లు.. పచ్చని పొలాలు కనిపిస్తుంటాయి. వాటికితోడు పిల్ల, పెద్ద కాలువలు, కాలువ గట్లు కనిస్తాయి. పలురకాల తోటలు, చల్లటి పైరగాలి, పెద్ద పెద్ద పెంకుటిళ్లు ఇలా బాపుగారి బొమ్మలా గ్రామాలు పలకరిస్తుంటాయి. పల్లెలు అంటేనే సహజత్వానికి దగ్గరగా ఉంటాయి. మనుషుల మధ్య బంధాలూ అలానే ఉంటాయి. సాయం చేయడంలోనూ ఒకరకంటే ఒకరు ముందుకు వస్తుంటారనేది చెప్పుకుంటుంటం. బంగారం పండించే రైతులకూ పల్లెలే అడ్డా.అలాంటి పల్లెటూరిలో ఉపాధి దొరికే మార్గం లేక ప్రజలు పట్నం బాటపడుతున్నారు. పట్నం వస్తే ఏదో ఒకటి చేసుకొని బతకవచ్చని పట్టణాలకు చేరుకుంటున్నారు. దీంతో గ్రామాల్లో జనాభా రోజురోజుకూ తగ్గుతోంది. తాజాగా.. కేంద్ర వైద్యారోగ్య శాఖ వెల్లడించిన వివరాలను ఒకసారి పరిశీలిస్తే.. మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. పల్లెల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది.గ్రామాల్లోని ప్రజలు కొందరు ఉపాధి నిమిత్తం పట్టణాల బాట పడుతుండగా.. మరికొందరు తమ పిల్లల చదువుల కోసం అంటూ వసల వెళ్తున్నారు. ఆ సంఖ్య ఒకప్పుడు వందల్లో ఉంటే ఇప్పుడు లక్షలకు చేరుకుంది. గ్రామాల్లో ఉండలేక.. వీడుతున్నారు. ఈ క్రమంలో కేంద్ర వైద్యారోగ్య శాఖ 'హెల్త్ డైనమిక్స్ ఆఫ్ ఇండియా 2022-23'ని వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం.. 2011 నుంచి 23 మధ్య తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ జనాభా -7.84శాతం తగ్గింది. పట్టణ జనాభా 34.05 శాతం పెరిగిందని వెల్లడించింది. జూలై 1, 2023 నాటికి రాష్ట్ర జనాభా 3,81,35,000కి చేరిందని పేర్కొంది. జనసాంద్రత అంశంలోనూ చదరపు కిలోమీటర్ పరిధిలో దేశంలో ఢిల్లీ 14,491తో టాప్‌లో ఉండగా.. తెలంగాణ 386తో 18వ స్థానంలో ఉందని వివరించింది. అదే పట్టణాలకు వచ్చే సరికి 4,885, గ్రామాలలో 210 ఉందని పేర్కొంది.

## పాడి రైతుల మృతుల కుటుంబాలకు భీమ చెక్కులు పంపిణీ



**తొలి సమయం కరీంనగర్ సెప్టెంబర్ 11** కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపని హుస్నాబాద్ మిల్క్ చిల్లింగ్ సెంటర్ పరిధిలోని, చిగురు మామిడి, కోహెడ, హుస్నాబాద్, అక్కన్నపేట్ మండ లాలలోని కరీంనగర్ డెయిరీ పాడి రైతులు మృతి చెందిన మృతుల కుటుంబాలకు 50 వేల చొప్పున, 43 మంది పాడి రైతులకు భీమా చెక్కులను కరీంనగర్ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ శంకర్ రెడ్డి బుధవారం హుస్నాబాద్ పరిధిలోని మిల్క్ చిల్లింగ్ సెంటర్ లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ పాడి రైతు భరోసా భీమా పథకంలో,పాల ఉత్పత్తిదారులు మరణిస్తే అతని కుటుంబానికి డెయిరీ రూ. 50,000 ఆర్థిక సహాయం అందిస్తుందని,43 మంది పాడి రైతుల కుటుంబాలకు అందజేయడం జరిగిందని వారు తెలిపారు. వారి వెంట కరీంనగర్ డెయిరీ బోర్డు డైరెక్టర్లు, నారాయణరెడ్డి, రవి, ప్రభాకర్ రావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎం. సి. సి. మేనేజర్లు కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చింతపూల నాగయ్య, మరియు రూట్ సూపర్వైజర్లు, వివిధ గ్రామాల డెయిరీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతిపురంలో వైద్య శిబిరం

**తొలి సమయం చర్ల సెప్టెంబర్ 11**

డాక్టర్ శ్రీధర్ మెడికల్ ఆఫీసర్ చర్ల ఆధ్వర్యం లోమలేరియా ప్రభావిత ప్రాంతమైన క్రాంతి పురం,రాజయ్య కాలనీ లో బుదవారం ఆరోగ్య శిభిరం నిర్వహించటం జరిగినది.ఈ ఆరోగ్య శిభిరం లో ముప్పై అయిదు మంది చిరు వ్యాధులకు వైద్యం అందించటం జరిగినది.జ్వరం తో బాధపడుతున్న ఇద్దరి నుండి మలేరియా పరీక్షలు చేసి సాధారణ జ్వరం గా గుర్తించి వైద్యం అందించటం జరిగినది. డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ జ్వరం వచ్చినట్లైతే వెంటనే ప్రభుత్వ వైద్యశాల కు రావాలని అశ్రద్ధ చేయకూడదని తెలియ జేశారు.ఆరోగ్య కార్యకర్త లు ఆశ కార్యకర్తలు ప్రతి రోజు ఈ గ్రామాన్ని సందర్శించి జ్వరం కానీ ఇతర అనారోగ్య సమస్యలు తో గానీ ఎవరైనా బాధపడుతున్నట్లు గుర్తిస్తే దగ్గర ఉండి గవర్న మెంట్ హాస్పిటల్ పంపించాలి అని తెలియజేశారు.ప్రజలు వర్షాకాలం అవటం వలన దోమలు అధికం గా ఉండటం వలన మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది కనుక అందరూ దోమ తెరలు వాడాలని తెలియ జేశారు.ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్ రాం ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ హైమావతి ,ధర్మా రావు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆర్ఎస్వి, ఎయిడ్,రూరల్ డెవలప్ మెంట్ సర్వీస్ సొసైటీ

# వరద బాధితులకు సహాయం

### వరద బాధితులకు 2 లక్షల విలువైన నిత్యావసర సరుకులు, బట్టలు సహాయం






**తొలి సమయం, మహబూబాబాద్ సెప్టెంబర్ 11:** రైతు స్వరాజ్య వేదిక (ఆర్ఎస్వి), అసోసియేషన్ ఫర్ ఇండియా డెవలప్మెంట్ (అమెరికా సంస్థ), రూరల్ డెవలప్మెంట్ సర్వీస్ సొసైటీ (ఆర్ డిఎస్ఎస్) వారి ఆర్థిక సహకారంతో మహబూబాబాద్ జిల్లా వరద బాధితులకు 2 లక్షల విలువైన నిత్యావసర సరుకులు, బట్టలు పంపిణీ చేశారు. నెల్లికుదురు మండలం రావిరాలలో 70 కుటుంబాలకు, మరిపెడ మండలం సీతారాం తండాలో 48 కుటుంబాలకు, బాలిన ధర్మారంలో 27 కుటుంబాలకు, బయ్యారం మండలంలో 12 కుటుంబాలకు, మహబూబాబాద్ వికలాంగుల కాలనీలో 3 కుటుంబాలకు మొత్తం 160 బాధిత కుటుంబాలకు సహాయం అందజేశారు. ఒక్కో కుటుంబానికి 10 కేజీల బియ్యం,కేజీ పప్పు, కేజీ వంటనూనె, కేజీ ఉల్లిగడ్డలు, పావుకేజీ చింతపండు తో పాటు చద్దర్లు, బట్టలు పంపిణీ చేశారు.సీతారాం తండా పాఠశాలకు 3 వేల రూపాయల విలువైన సామాగ్రిని అందించారు.

మొత్తం 16 క్వింటాళ్ళ బియ్యం,160 వంటనూనె పాకెట్లు,1.60 క్వింటాళ్ళ పప్పు,1.60 క్వింటాళ్ళ ఉల్లిపాయలు, 40 కేజీల చింతపండు, 200 చద్దర్లు,150 చీరలు,100 మహిళల డ్రస్సులు కలిపి 2 లక్షల రూపాయల విలువైన వస్తు సామాగ్రి పై గ్రామాలలోని బాధిత కుటుంబాలకు అందజేశారు.వరద బాధిత గ్రామాలను సందర్శించి సహాయాన్ని అందజేసిన బృందంలో ఆర్ డి ఎస్ ఎస్ , ఆర్ ఎస్ వి బాధ్యులు రణబోతు శ్రీనివాస్, రామిశెట్టి నవీన్, అఖిలభారత రైతుకూలీ సంఘం ఎ ఐ కే ఏం ఎస్ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య, జిల్లా కార్యదర్శి గుజ్జు దేవేందర్, టీపీటీఫ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాస్,పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు,పి వై ఎల్ జిల్లా కార్యదర్శి బట్టు చైతన్య, రావిరాల మాజీ సర్పంచ్ బట్టు బిన్నమ్మ, బయ్యారం మాజీ ఎంపీపీ ఊకె పద్మ,పాక్స్ మాజీ చైర్మన్ రామగిరి బిక్షం తదితరులు వున్నారు. రైతు స్వరాజ్య వేదిక (ఆర్ ఎస్ వీ ), ఎయిడ్ (అమెరికా సంస్థ), రూరల్ డెవలప్మెంట్ సర్వీస్ సొసైటీ వారు ఖమ్మం జిల్లాలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఇదే తరహాలో సహాయక కార్యక్రమాలు చేస్తున్నట్టుగా సంస్థ బాద్యులు తెలియచేసారు.

# తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కో స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ విద్యార్థులకు టై బెల్టుల అందజేత





**తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 11:** మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణపల్లి విద్యార్థులకు తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కా మరియు స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సమితి వారి ఆధ్వర్యంలో 115 మంది విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి పూల్ చంద్ చేతులమీదుగా టై బెల్టులు అందజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారవత్ భద్రు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి.పూల్ చంద్, ఈదులపూసపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పూజారి వీరయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు టై,బెల్టులు, పలకలు, ఎన్ఎంఎంఎస్ పుస్తకాలు లాంటి ఉపయోగకరమైన వస్తువులు అందజేయడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు ఈ విధంగా చేయూతనివ్వడం ద్వారా పిల్లలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.

ఇలాంటి దాతలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో మరికొంతమంది ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కొరకు సహకారం అందించ డానికి ముందుకు రావాలని కోరారు. అదేవిధంగా స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు అన్ని రకాలుగా సహకారం అందించాలని, అటువంటి ఉద్దేశంతో ఈ పుస్తకాలు, టై, బెల్టులు అందివ్వడం జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు బాగా చదివి ఉన్నతక స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. బ్రాహ్మణపల్లి పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులు,పలకలు, ఎన్ఎంఎంఎస్ పుస్తకాలు అందించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ బాధ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సోసైటీ సభ్యులుమేకల కృష్ణయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పి మౌనిక, మాడిశెట్టి సూర్య ప్రకాష్, జి పవన్ రాజ్, వి శ్రీదేవి,బి కృష్ణమూర్తి బొడ్డుపల్లి శంకర్, రాచకొండ ఉపేందర్, బానోత్ శంకర్, సుందర్ శివ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సరైన పోషణ..ఆరోగ్య తెలంగాణనే లక్ష్యంగా పోషణ మాసోత్సవాలు : సిడిపిఓ అవంతి



**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి :** సరైన పోషణ..ఆరోగ్య తెలంగాణనే లక్ష్యంగా పోషణ మాసోత్సవాలను నిర్వహిస్తున్నామని ప్రీ స్కూల్ ట్రైనింగ్ సిడిపిఓ అవంతి అన్నారు. బుధవారం పోషణ మాసోత్సవాలను పురస్కరించుకొని పర్లపల్లి అంగన్వాడీ సెక్టార్ పరిధిలోని పర్లపల్లి-1 అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలను నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహార పదార్థాల ప్రదర్శనను నిర్వహించి..వాటి విలువపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రీ స్కూల్ ట్రైనింగ్ సిడిపిఓ అవంతి మాట్లాడారు. పోషణ లోపం లేకుండా ఉండే రామాలే లక్ష్యంగా అంగన్వాడీ కేంద్రాలు పని చేయాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లల ఎదుగుదల సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా పౌష్టికాహారం అందిస్తూ..రక్తహీనత..తక్కువ బరువును అరికట్టేందుకు పెద్ద ఎత్తున పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. గర్భిణీ స్త్రీ మొదటి రోజు నుండి బిడ్డ పుట్టిన తర్వాత 2 సంవత్సరాల వరకు తీసుకోవాల్సిన పోషకాహార పదార్థాలు, తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా ప్రతినెల తల్లి, బిడ్డల బరువులు, ఎత్తులు చూసి పోషకాహార లోపం ఉన్న పిల్లలకి వైద్యాధికారుల సూచన మేరకు అదనపు పోషకాహారం అందించి..సాధారణ స్థితికి తేవడంలో అంగన్వాడీలు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమం అనంతరం బాలింతలు, గర్భిణీ స్త్రీలతో పోషణ ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని, పిల్లలకి అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత, హెల్త్ సూపర్వైజర్ జమున, స్కూల్ టీచర్స్, ఆశాలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు, సెక్టార్ అంగన్వాడీ టీచర్లు మరియు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న నష్టాన్ని పరిశీలించడానికి వచ్చిన కేంద్రం బృందాలను స్వాగతం పలికిన కలెక్టర్



**తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 11:** గృహాలు,రోడ్లు, భవనాలు, చెరువులు, కుంటలు,వాగులు,వంతెనలు, పంట, పశు సంపద నష్ట వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి వచ్చిన కేంద్ర బృందం సభ్యులు, కల్నల్ కెపి సింగ్, మహేష్ కుమార్, శాంతినాథ్ శివప్ప కాగి, ఎస్ కె కుష్వాహ, టీ. నియలకన్నన్, డాక్టర్ శశివర్ధన్, రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్, సెక్రెటరీ మైన్స్ అండ్ జియలజీ సురేంద్రమోహన్ తదితరులకు రోడ్లు ,భవనాల అతిథి గృహంలో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్వాగతం పలికారు ఈ కార్యక్రమం లోఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆర్ అండ్ బి ఎస్ఈ నాగేంద్ర రావు, తొర్రూరు ఆర్డిఓ నరసింహారావు, మరిపెడ తహసిల్దార్ డి.సైదులు, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ లో రేవ్ పార్టీపై దాడి నిర్వహించిన ఎస్ఓటి పోలీసులు



**తొలి సమయం హైదరాబాద్ సెప్టెంబర్ 11:** గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గెస్ట్ హౌస్ లో రేవ్ పార్టీని మాదాపూర్ ఎస్ఓటి పోలీసులు భగ్నం చేశారు. 18 మంది యువతీయువకులను అదుపులోకి తీసుకున్నారు.లి వీరిలో ప్రభుత్వ ఉద్యోగుల, సాఫ్ట్వేర్ ఉద్యోగులు, సినీరంగానికి చెందిన వారు ఉన్నారు.నిందితుల నుంచి గంజాయి ప్యాకెట్లు, ఈ-సిగరెట్లు స్వాధీనం చేసుకున్నారు..దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పోతుగల్లు రోడ్లన్నీ మురికి కూపాలు

**- ఈగలు, దోమలకు ఆవాసాలు**

**- దుర్వాసన వెదజల్లే కేంద్రాలు**

**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి 11:**



మొగుళ్ళపల్లి మండలంలోని పోతుగల్లు గ్రామంలోని రోడ్లన్నీ మురికి కూపాలుగా మారాయి. దీంతో గ్రామంలోని రోడ్లన్నీ ఈగలకు, దోమలకు ఆవాసాలుగా.. దుర్వాసన వెదజల్లె కేంద్రాలుగా మారి ప్రజలు డెంగ్యూ, మలేరియా లాంటి విష జ్వరాలకు గురవుతున్నారు. డ్రైనేజీ మురుగునీరు రోడ్లపైకి రావడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామంలో డ్రైనేజీ నిండి చెత్తాచెదారంతో పేరుకుపోవడంతో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. డ్రైనేజీలోని మురుగునీరు బయటికి రావడంతో ఈగలు, దోమలు దుర్వాసనతో ప్రజలు విష జ్వరాల భారీన పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి మురుగునీటితో నిండి ఉన్న డ్రైనేజీలను తక్షణమే శుభ్రం చేయించి..రోడ్లన్నీ బురదమయం కాకుండా చూడాలని పోతుగల్లు గ్రామస్తుడు నరెడ్ల రాజు అధికారులను కోరుతున్నాడు.

### కేటీఆర్ సేన సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులుగా జన్నె శ్రీకాంత్

**తొలి సమయం,జయశంకర్ భూపాలపల్లి సెప్టెంబర్ 11:**



కేటీఆర్ సేన సోషల్ మీడియా భూపాలపల్లి నియోజకవర్గ అధ్యక్షులుగా మొగుళ్ళపల్లి మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన జన్నె శ్రీకాంత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు వీసం భరత్ రెడ్డి మరియు నియోజకవర్గ అధ్యక్షుడు పిన్నింటి మణిదీప్ రావు జన్నె శ్రీకాంత్ కు నియామక పత్రాన్ని అందజేశారు.

### తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు నిర్వాహకుడిగా శివకుమార్




**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి సెప్టెంబర్ 11:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన పాడుగుల రాజేశ్వరీ-సంపత్ ల కుమారుడు పాడుగుల శివకుమార్ మండలంలోని ఇస్సిపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ లో 10వ తరగతి వరకు చదివిన తర్వాత ఇంటర్మీడియట్ చదువులకు మరిపెడలోని గురుకులంలో చదివి వృత్తిరీత్యా వ్యాయామ ఉపాధ్యాయుడిగా తన విధులు నిర్వహిస్తున్నాడు. 2012 నుండి ఖోఖో ఆటలో అత్యున్నత ప్రదర్శన కనబరుస్తూ ఎన్నోసార్లు వరంగల్ జిల్లా టీం నుండి ఆడి తనదైన రీతిలో గుర్తింపుగా పేరు తెచ్చుకొన్నాడు. తెలంగాణ టీం నుండి పాలు మార్లు క్రీడాకారుడిగా, కోచ్ గా గుర్తింపు పొందాడు. 2024-25 రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు నిర్వాహకులుగా తాను పని చేసే పాఠశాల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. హైదరాబాద్ లో ఖోఖో బాలుర జట్టుకి హెడ్ కోచ్ గా నియమితులు అయ్యాడు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ..నన్ను ప్రోత్సహించిన మేన మామ గుత్తికొండ బాలకృష్ణ, కోచ్ లు సురేష్, సదానందం, విజేందర్ లకి ఆయన ప్రత్యేక ధన్యవాదములు తెలిపాడు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణమైన ఆరోగ్యం

### - అంగన్వాడీ సెక్టార్ సూపర్వైజర్ మాధవి


**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి 11:**



పౌష్టికాహారంతోనే సంపూర్ణమైన ఆరోగ్యాన్ని అందించి, ఇంటింటా వెలుగులు నింపాలని అంగన్వాడీ సెక్టార్ సూపర్వైజర్ మాధవి అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మాధవి గర్భిణీ స్త్రీలు, బాలింతలనుద్దేశించి మాట్లాడారు. నేటి కిషోర్ బాలికలే..రేపటి శక్తివంతమైన మహిళలుగా ఉండాలంటే..వాళ్లు రక్తహీనతకు గురికాకుండా సరైన పోషకాహారాలు..ఆకుకూరలు, పండ్లు, గుడ్లు ఎక్కువగా తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు కూడా సంపూర్ణ పోషకాహారం తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్రంలో ప్రతిరోజు ఒక పూట భోజనం, అన్నం, పాలు, గుడ్లు తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తుందని వివరించారు. అలాగే పుట్టిన బిడ్డకు తల్లి ఇచ్చే ముర్రుపాలు అమృతంతో సమానమన్నారు. బాలింతలు పిల్లలను ఆరోగ్యవంతంగా పెంచుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం, అంగన్వాడీ టీచర్స్, తల్లులు, ఆయాలు పాల్గొన్నారు.

### సీఎం రేవంత్‌తో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ

**తొలి సమయం హైదరాబాద్ సెప్టెంబర్ 11:** జూబ్లీహిల్స్ నివాసంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. తాను ప్రకటించినట్లుగా ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. కోటి విరాళం అందించారు పవన్ కళ్యాణ్. ఇందుకు సంబంధించిన చెక్‌ను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు పవన్ కల్యాణ్.



# రాజకీయ అవినీతిపై ఉద్యమించాల్సిందే !

న్యూఢిల్లీ : రాజకీయ అవినీతిపై పరస్పర విమర్శలతో కాలం గడిపేస్తున్నారు. ప్రజలు కూడా పెద్దగా రాజకీయనేతల అవినీతిపై చర్చించడం లేదు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో గత పాలకుల అవినీతి తారాస్థాయికి చేరింది. అలాగే రాష్ట్రాలను అప్పుల్లో ముంచారు. తాజాగా ఆర్థిక సంఘం ముందు తెలంగాణ ప్రభుత్వం కూడా అప్పుల గురించి ప్రస్తావించింది. రెండు రాష్ట్రాల్లో ఇప్పటికే అప్పులపై శ్వేతపత్రాలను విడుదల చేశారు. కెసిఆర్, జగన్ పాలనలో అవినీతితో పాటు రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకు పోయాయి. విభజన కారణంగా ఈ రెండు కుటుంబాలు బాగా సంపాదించుకున్నాయని అక్కడ చంద్రబాబు..ఇక్కడ రేవంత్ రెడ్డిలు పదేపదే ఆరోపిస్తున్నారు. అవినీతి కారణంగా విభజిత రాష్ట్రాల్లో అభివృద్ధి పక్కకు పోయింది. అభివృద్ధి పేరుతో అప్పులు మిగిలాయి. విభజన కారణంగా ప్రజలకు మిగిలింది అప్పులే. ఇలా నేతలు ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు అప్పులు చేసి, రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా..కేంద్రం ప్రేక్షక పాత్ర పోషిస్తోంది. రాష్ట్రాలు చేసే అప్పులపై లేదా కేంద్రం చేసే అప్పులపై ఎక్కడా చెక్ లేకుండా పోయింది. అలాగే రాజకీయ నేతల అవినీతిపైనా కోర్టుల్లో కేసులు తేలడం లేదు. దీనిని నివారించి,రాజకీయాల్లో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని తీసుకుని రావాలని లోక్‌పాల్ అవసరం ఉందని గతంలోనే సామాజికవేత్త అన్నా హజారే పోరాటం చేసినా లాభం లేకుండా పోయింది. అన్నా ఉద్యమాన్ని హైజాక్ చేసి, ఆప్ పార్టీని పెట్టి అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ ఇప్పుడు అవినీతి కేసులో జైలులో ఉన్నారు. కాంగ్రెస్ అవినీతిని ప్రశ్నించిన కేజ్రీవాల్ ఇప్పుడు కాంగ్రెస్‌తో అంటకాగుతున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు జగన్, కెసిఆర్ అవినీతి అక్రమాలపై ఎవరు చర్యలు తీసుకోవాలి..ఎవరు కేసులు పెట్టాలన్నదే ప్రశ్న. గతంలో పదేపదే కెసిఆర్ అవినీతి గురించి మాట్లాడిన ప్రధాని మోడీ ఇప్పుడు చప్పుడు చేయడం లేదు. బిజెపి నేతలు కూడా మిన్నకున్నారు. ఇప్పుడు అన్నాహజారే లాగా ఎవరో ఒకరు ముందుకు రావాల్సి ఉంది. అవినీతిపై ఉద్యమించాల్సి ఉంది. ఎందుకంటే రాజకీయ నేతలు అధికారం కోసం ఉచిత తాయిలాలు ప్రకటించి అమలు చేయడంతో రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి. ఇది ఒక్క తెలుగు రాష్ట్రాల సమస్యే కాదు. దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. ప్రతి రాష్ట్రంలోనూ ఇదే కనిపిస్తోంది. తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవిం చాల్సిందే. గతంలో కొన్ని కేసుల్లో ఉన్న జగన్ జైలుకు వెళ్లి వచ్చాక..బెయిల్‌పై ఉంటూ సిఎంగా అధికారంలో ఉన్నారు. నిజానికి మనదేశంలో చట్టాలు సక్రమంగా లేకపోవడం వల్లనే రాజకీ నేరాలకు సకాలంలో శిక్షలు పడడం లేదు. రాజకీయ నాయకులు తాము చేసే అక్రమాలపై సులువుగా తప్పించు కుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కేసునే తీసుకుంటే ఎన్నో ఏళ్లుగా ఇది నానుతోంది. నిజానికి కాలపరిమితి విధించి తీర్పులు వెలువరించేలా మన శిక్షాస్మృతిని మార్చుకోవాల్సిన అసవరం ఉంది. అలాగే కేసుల్లో బెయిల్‌పై ఉన్న వ్యక్తి సిఎం పోస్టుకు తగునా అన్నది కూడా చూడాలి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ ఉదంతం, కాళేశ్వరం అవినీతి, విద్యుత్ పేరుతో లెక్కకు అందని అప్పులు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పేరుతో వేలకోట్లు ఊడ్చేశారు. తెలంగాణ ఉద్యమంపేరు చెప్పి తెలంగాణలో అధికారం లోకి వచ్చిన మహానుభావులు ఇప్పుడు ఈ అవినీతిపై మాట్లాడం లేదు. కేంద్రంలో పదవులు పొందిన ఇద్దరు మంత్రులు కూడా మాట్లాడడం లేదు. ఇంతకంటే దారుణం ఉండబోదు. ఇలా నేరాలు చేసే వారంతా మన పాలకులు అవుతూ పోతుంటే ప్రజాస్వామ్యంలో నేర సామ్రాజ్యం రాజ్యమేలుతుంది. దీనికితోడు ఎపిలో అరాచకం, అక్రమాలు రాజ్యమేలాయి. కక్షపూరి రాజకీ యాలు రాజ్యమేలుతున్న కాలమిది. హుందా రాజకీయాలను పక్కన పెట్టారు. రాజకీయ నేతలు అవినీతికి పాల్పడితే తాటతీయాల్సిందే. అందుకు ఎవరు కూడా మినహాయింపు కాదు. జగన్ పాలనలో జరిగిన ఇసుక, మైనింగ్ మాఫియాలనపైనా చర్యలు తీసుకోవాలి. ఎపి కావచ్చు..తెలంగాణ కావచ్చు... అవినీతి కేసుల్లో ఎవరు ఉన్నా నిగ్గు తేల్చాల్సిందే. ఇలాంటి సదర్భాల్లో కేంద్రంలో ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. పాలకులు ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా విచారణ జరపాల్సిందే. లోక్‌పాల్ బిల్లు తెస్తే తప్ప రాజకీయ నాయకుల ఆటలు కట్టించలేం. రాజకీయ అవినీతిపై ప్రత్యేక కోర్టుఉల ఉండాలి. రాజకీయ అవినీతిని అరికడితే తప్ప మనదేశం దరిద్రం తీరదు. చంద్రబాబు కావచ్చు.. జగన్ కావచ్చు..కెసిఆర్ కావచ్చు..అవినీతి ఎవరిదైనా సత్వర విచారణ చేయించి బొక్కలో తోయాల్సిందే. పాలకులన్న వారు నిజాయితీగా ఉండేలా మన చట్టాలు ఉండాలి. అక్రమ సంపాదనలపై నిఘా కన్ను వేయాలి. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావాలన్న అన్నా హజారే డిమాండ్‌ను ప్రధాని మోడీ పక్కన పెట్టారు. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడంతో పాటు రాజకీయ నేతల అవినీతి కేసుల్లో త్వరగా విచారణ జరిపి, తీర్పులు వచ్చేలా ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేసి రాజకీయ అవినీతిని చర్చించేందుకు ఎజెండాగా తయారు చేయాలి. ఏడాదిలోగా ఎలాంటి కేసుకైనా విచారణ ముగించి తీర్పు వచ్చేలా వ్యవస్థలను బలోపేతం చేయాలి. కఠిన శిక్షలు అమలు చేయాలి. చైనాలోలాగా కఠిన శిక్షలు వేస్తూ పోతే తప్ప రాకీయ అవినీతికి చరమగీతం పాడలేం. లేకుంటే తిండికి, గుడ్డకు కూడా గతిలేని వాడు గద్దెనెక్కడం..వందలు, వేల కోట్లకు అధిపతిగా మారడం చూస్తున్నాం. మోడీ హయాంలో కూడా సిబిఐ, ఇడి దాడులు జరుగుతున్నా అవన్నీ రాజకీయ కక్షసాధింపు చర్యలుగానే ఉంటున్నాయి. ఎక్కడా ఒక్క కేసులో శిక్షలు పడ్డ దాఖలాలు లేవు. కవిత లిక్కర్ స్కామ్ తీసుకుంటే ఇడి,సిబిఐ అధికారులు కేసు నిగ్గు తేల్చలేదు. రాజీకయ పార్టీల నేతలంతా ఒకే తాను ముక్కలు కావడంతో లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడం లేదు. అది వస్తే తప్ప రాజకీయ అవినీతికి కళ్లెం పడదు. రాజకీయ అవినీతిని అంతమొందించేలా చట్టాలు బలోపేతం చేసే లోక్‌పాల్ వ్యవస్థకు శ్రీకారం చుట్టే సాహసం చేయాలి. అందుకు ప్రజలు నిరంతరంగా నిలదీస్తూ పోవాలి. అవినీతి వ్యతిరేక ఉద్యమాన్ని ప్రజలే ప్రారంభించాలి.

# కాంగ్రెస్ పాలనలో ఢిల్లీ యాత్రలు తప్పవు

## - మరోమారు ఢిల్లీకి వెళుతున్న సిఎం రేవంత్ - మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్‌లో ఊహాగానాలు

**తొలి సమయం హైదరాబాద్,సెప్టెంబర్11:** కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా ఢిల్లీకి పర్యటనలు తప్పవు. ప్రతి చిన్న విషయానికి పదేపదే యాత్రలు చేయాల్సిందే. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తరవాత ఇప్పటికే పలుమార్లు సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి, మంత్రులు ఢిల్లీ యాత్రలు చేశారు. పదినెలల్లో పలుమార్లు తిరిగిన తరవాత పిసిసి చీఫ్ పదవిని ఖరారు చేసింది. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ఈ విషయంలో మాత్రం ఫ్యుడల్ విధానంలోనే సాగుతున్నారు. సిఎంలు సామంతరాజుల్లా ఢిల్లీ చుట్టు చక్కర్లు కొట్టాల్సి వస్తోంది. సిఎంగా రేవంత్ రెడ్డికి కూడా ఇది తప్పడం లేదు. ఇకపోతే తాజాగా మరోమారు సిఎం ఢిల్లీకి వెళుతున్నారు. తెలంగాణ రాజకీయ వర్గాలు ఎప్పుడెప్పుడూ అని ఎదురుచూస్తున్న కేబినెట్ విస్తరణ త్వరలోనే జరగబోతోందనే సంకేతాల నేపథ్యంలో ఆయన ఢిల్లీ పర్యటనకు ప్రాధాన్యం ఉండనుంది. త్వరలోనే ఈ పక్రియ షురూ కానుందని అంటున్నారు. ఈ మేరకు ముహూర్తం ఖరారైందనే సందేహాలకు ఔననే సమాధానం వస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లనున్న నేపథ్యంలో ఈ ఊహాగానాలు మరింత జోరందుకున్నాయి. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కసరత్తు మొదలైందనే చర్చ జోరుగా నడుస్తోంది. గురువారం సాయంత్రం కాంగ్రెస్ అధిష్టానంలో రేవంత్ రెడ్డి చర్చలు జరుపుతారని తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉందని సమాచారం. నామినేటెడ్, ఎమ్మెల్సీ స్థానాల భర్తీ, పీసీసీ చీఫ్ నియామకం పూర్తవ్వడంతో ప్రస్తుతం అందరి దృష్టి మంత్రివర్గ విస్తరణపైనే పడింది. డిసెంబర్ 7న సీఎం రేవంత్ రెడ్డితో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో 6 కేబినెట్ బెర్తులు ఖాళీగా ఉన్నాయి. హోం మంత్రిత్వశాఖ, మున్సిపల్, విద్య, మైనింగ్‌తో పాటు పలు కీలక శాఖలు సీఎం వద్దే ఉన్నాయి. కాగా కేబినెట్‌లో చోటు కోసం పలువురు సీనియర్ల ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ కేబినెట్ విస్తరణలో పలువురు సీనియర్ మంత్రి పదవులు ఆశిస్తున్నారు. ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ కోదండరామ్ నియామకం అయ్యాక ఆయనను కేబినేట్‌లోకి తీసుకుంటారని అంటున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయనది కీలక పాత్ర. ఆయన లేకుండా ఉద్యమాన్ని చూడలేం. అందుకే తొలి ప్రాధాన్యం ఆయనకే ఉంటుందని అంటున్నారు. అలాగే ఆయనకు కీలకమైన విద్యారంగాన్ని కేటాయించే అవకాశం ఉంది. కోదండరామ్ విషయంలో కాంగ్రెస్ అధిష్టానానికి కూడా స్పష్టత ఉంది. ఇక రేసులో ఉన్న నేతల విషయానికి వస్తే ఆదిలాబాద్ నుంచి గడ్ వివేక డెం బ్రదర్స్, మంచిర్యాల నుంచి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, నిజామాబాద్ జిల్లా నుంచి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి ఉన్నారు. వీరితో పాటు నల్గొండ జిల్లా నుండి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మహబూబ్ నగర్ నుంచి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్, మైనార్టీ కోటాలో షబ్బీర్ అలీ, అజారుద్దీన్ అమాత్య పదవులను ఆశిస్తున్నారు. మరి వీరిలో ఎవరిని పదవులు వరించనున్నాయన్నది చూడాలి. అనూహ్యంగా ఇంకెవరైనా రేసులోకి వచ్చి పదవులు దక్కించుకుంటారాఅనేది చూడాల్సి ఉంది. పార్టీ మారిన వారికి ఛాన్స్ ఉంటుందా అన్నది కూడా ఆసక్తిగా మారింది. ఇప్పటికే పదిమంది వరకు చేరారు. మరికొందరు చేరుతారన్న ప్రచారం ఉంది. మరోవైపు ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో గురువారం భేటీ కానున్నారు. వరద నష్టం అంచనా విరాలు చెప్పి కేంద్ర సాయం కోరనున్నారు. అలాగే అనేక అంశాలపై కేంద్రమంత్రులను కూడా కలిసే అవకాశం ఉంది. అపాయింట్‌మెంట్ దొరికితే ప్రధానిని కలిసి వరద నష్టం సాయంపై చర్చించాలని సిఎం రేవంత్ అనుకుంటున్నారు.



# పాస్‌పోర్ట్‌పై జగన్‌కు హైకోర్టులో ఊరట

## - ఐదేళ్ల కోసం పాస్‌పోర్ట్ ఇవ్వాలని ఆదేశం - ట్రయల్ కోర్టు షరతులు వర్తిస్తాయని వెల్లడి



**తొలి సమయం అమరావతి,సెప్టెంబర్11:** మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. పాస్ పోర్ట్ రెన్యువల్ చేయాలని హైకోర్టులో జగన్ పిటిషన్ పట్ల సానుకులంగా స్పందించింది. ఐదేళ్ల పాటు పాస్ పోర్ట్ రెన్యువల్ చేయాలని హైకోర్టు ఆదేశించింది. పాస్ పోర్టు విషయంలో ప్రజాప్రతినిధుల కోర్టు ఏడాదికి పరిమితం చేసిన రెన్యువల్ ను ఐదేళ్లకు పెంచూతూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్ట్ విధించిన పాస్‌పోర్టు కాలపరిమితిని ఒక ఏడాది నుంచి ఐదేళ్లకు పెంచుతూ ఆదేశాలు ఇచ్చింది. కానీ విజయవాడ కోర్ట్ ఆదేశాల ప్రకారం ప్రజాప్రతి నిధుల కోర్ట్‌కు వెళ్లి రూ.20 వేల పూచీకత్తు స్వయంగా సమర్పిం చాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. ట్రయల్ కోర్ట్ విధించిన మిగతా షరతులు అన్నీ యథావిధిగా ఉంటాయని హైకోర్టు స్పష్టం చేసింది. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పరాజయంతో ముఖ్యమంత్రి పదవి కోల్పోయిన వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌కు ఒక్కసారిగా కష్టాలు చుట్టుముట్టాయి. సీఎం పదవి పోయిన వెంటనే.. ఆయనకు గతంలో ఇచ్చిన డిప్లమేటిక్ పాస్‌పోర్టు రద్దయిపోయింది. అక్రమాస్తుల కేసులో ఆయనకు బెయిల్ ఇచ్చేటప్పుడు కోర్టు సాధారణ పాస్‌పోర్టు స్వాధీనానికి ఆదేశించింది. దీంతో.. కుమార్తె పుట్టిన రోజుకు లండన్ వెళ్లడానికి ఆయనకు అనుమతిచ్చిన సీబీఐ కోర్టు.. సాధారణ పాస్‌పోర్టును ఐదేళ్ల పాటు రెన్యూవల్ చేయాలని ఆదేశించింది. అయితే.. ఐదేళ్ల కాలపరిమితితో కూడిన పాస్‌పోర్టును పొందేందుకు విజయవాడ ప్రజా ప్రతినిధుల కోర్టులో నమోదైన కేసు ఆయనకు అడ్డంకిగా మారింది. కోర్టు జగన్‌కు ఏడాది కాలానికి మాత్రమే సాధారణ పాస్‌పోర్టు ఇవ్వాలని ఆదేశించింది. ఈసందర్భంగా కఠిన షరతులు విధించడంతో ఆయన హైకోర్టును అత్యవసరంగా ఆశ్రయించారు. వాస్తవానికి జగన్ తన లండన్ పర్యటనపై సొంత పార్టీ ముఖ్యులకు కూడా ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. కోర్టు అనుమతి తర్వాతే వారికా విషయం తెలిసింది. ఇప్పుడు ఆకస్మికంగా ఆయన లంచ్ మోషన్ వేయడంతో పాస్‌పోర్టు సమస్య వెలుగులోకి వచ్చింది. బుధవారం హైకోర్టులో పాస్‌పోర్టు అంశం విచారణకు రాగా.. కాలపరిమితిని పెంచడంతో పాటు.. ట్రయల్ కోర్టు షరతుల ఉంటాయని తేల్చిచెప్పింది.

# గోదావరి ఉధృతితో లంకగ్రామాల విలవిల

## - నాటు పడవలపై అధికారుల ఆంక్షలు - ఎటూ వెళ్లే దారిలేక ప్రజల ఆందోళన

**తొలి సమయం కోనసీమ,సెప్టెంబర్11:** వశిష్ఠ గోదావరికి వరద ప్రభావం మళ్లీ పెరిగింది. భద్రాచలం వద్ద నీటిమట్టం పెరగడంతో ధవళేశ్వరంలో రెండవ ప్రమాద హెచ్చరిక ప్రకటించారు. వరద నీరు దిగువకు రావడంతో గోదావరి ప్రమాద స్థాయిలో ప్రవహిస్తోంది. వరద మరింత పెరిగే అవకాశం ఉందని నది పరీవాహక గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లంక గ్రామాల్లోకి పూర్తిగా వరద నీరు చేరకపోయినా ఇప్పటికే లంక గ్రామాల ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. నెల రోజుల వ్యవధిలో రెండు సార్లు వరదలు లంక గ్రామాలను చుట్టుముట్టాయి. గోదావరి ఉధృతి క్రమంగా పెరుగుతుండటంతో కోనసీమ పరిధిలోని గోదావరి తీర లంక గ్రామాలు ముంపుతో అల్లాడుతున్నాయి. వరద ఉధృతి దృష్ట్యా అధికారులు నాటు పడవల రాకపోకలపై ఆంక్షలు విధించడంతో లంక గ్రామాలకు వెళ్లేవారికి, లంక గ్రామాల నుంచి ఇవతలి తీరానికి వచ్చే వారికి ఇబ్బందులు పెరిగాయి. బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్నారు. దీంతో గోదావరి తీరంలోని లంక గ్రామాల పరిస్థితి అధ్వాన్నంగా మారింది. లంకల్లో పంట పొలాలున్నవారు, పాడిపశువులున్నవారు వెళ్లటానికి మార్గం లేక ఇబ్బందులు పడుతున్నారు. కోనసీమలో భాగమైన ఆచంట మండలం పరిధిలోని అయోధ్యలంక, పుచ్చల్లంక, గ్రామాల వద్ద గంటగంటకూ గోదావరి మట్టం పెరుగుతుండటంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. నిత్యావసర వస్తువులు కావాలన్నా గోదావరి దాటి రావాల్సి ఉండటంతో ప్రజలు ఇబ్బందులపాలవుతున్నారు.గోదావరి దాటి రావాలంటే వీరికి నాటు పడవలే దిక్కు..గోదావరి పెరుగుతున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా గోదావరిలో పడవలు తిరగకుండా రాకపోకలు నిషేధించటంతో లంక గ్రామాలకు బయటి ప్రపంచంతో రాకపోకలు నిలిచిపోయాయి. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రాంతంలో పలు లంక గ్రామాలను వరదనీరు చుట్టుముట్టింది. గోదావరి మధ్యలో ఉన్న లంక గ్రామాల ప్రజలు బయటకు రావడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. రాజోలు నున్నవారి బాడవ, మెకనపాలెం ప్రాంతాలు వరదలో చిక్కుకున్నాయి. సఖినేటిపల్లి లంక కాజ్ వే, పుర్తిగా నీట మునగడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగతోంది.

# పదునెక్కుతున్న హైడ్రా కోరలు

## ఇక తదుపరి మూసీ ఆక్రమణలపై దృష్టి

**తొలి సమయం హైదరాబాద్,సెప్టెంబర్11:** రాష్ట్రంలో హైడ్రా దూసుకుపోతోంది. ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోవడం లేదు. ఇప్పటివరకు చేసింది కొంతే అయినా.. హైడ్రా పనితీరుకు ప్రజల్లో మంచి పేరు వస్తోంది. ఆక్రమణలు కూల్చాల్సిందేనని అంటున్నారు. రాజకీయనేతలు, రియల్టర్ల ఆక్రమణలు తొలుత కూల్చాలని కోరుకుంటున్నారు. నాలాలను ఆక్రమించిన వారు ఎవరైనా ఊరుకోవద్దని ప్రజలు సూచిస్తున్నారు. ఈ క్రమంలో మూసీ డెవలప్‌మెంట్ కోసం సిఎం రేవంత్ దృష్టి సారించారు. ఇందుకు అనుగుణంగా మూసీ ఆక్రమణలపై హైడ్రా దృష్టి పెడుతుందని అంటున్నారు. మూసి ఆక్రమణల తొలగింపు హైడ్రా తదుపరి టార్గెట్‌గా ఉంది. ఈ వారాంతంలో మూసి వైపుకు హైడ్రా బుల్డోజర్లు దూసుకెళ్లనున్నాయి. మూసిలో ఇళ్లను నిర్మించిన వారిపై చర్యలకు హైడ్రా సిద్ధమైంది. మూసి ఆక్రమణల తొలగించేందుకు రంగం సిద్ధమైంది. గత 15 ఏళ్లలో మూసి ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు భారీగా వెలిశాయి. ఇప్పటికే చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ మూసి ఆక్రమణలకు పాల్పడ్డ వారికి నోటీసులు జారీ అయ్యాయి.అర్హులైన బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయించేలా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. మూసి ఆక్రమణలపై ప్రభుత్వానికి హైడ్రా సమగ్ర నివేదిక అందజేసినట్లు తెలుస్తోంది. మూసిలో 10 వేలకు పైగా ఇళ్ళు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. అలాగే కొందరు మూసీలో మట్టి నింపి ఆక్రమించి వ్యాపార సముదాయాలు కట్టారు. గండిపేట నుంచి మొదలు నాగోల్ వరకు అనేక చోట్ల ఆక్రమణలు స్పష్టంగా కనిపిస్తున్నారు. మరోవైపు చెరువుల పరిరక్షణ లక్ష్యంతో ఏర్పాటైన హైడ్రా ని ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ స్థలాల సంరక్షణ, చెరువులు, నాలాలు, కుంటల ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు, అక్రమ కట్టడాలను కూల్చివేసేందుకు సంబంధించిన సర్వాధికారాలను హైడ్రాకు ఇచ్చేందుకు సిఎం రేవంత్ రెడ్డి సి÷-దందగా ఉన్నారు. రెవెన్యూ, ఆక్రమణల నిరోధం చట్టంపై కలెక్టర్ల నుంచి కిందిస్థాయి వరకు ఉన్న అధికారాలను హైడ్రాకు అప్పగించే దుకు అభ్యంతరాలు లేవని న్యాయ శాఖ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో తదుపరి చర్యలు తీసుకోవాలని కోరుతూ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నుంచి ఫైల్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వద్దకు వెళ్లింది. ఒకటి, రెండు రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డికి చేరనుంది. ఆ వెంటనే నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సమాచారం. దీంతో రెవెన్యూ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, నీటి పారుదల, పంచాయతీరాజ్, రోడ్లు-భవనాలు తదితర ముఖ్య శాఖల అధికారాలు హైడ్రాకు దక్కనున్నాయి. దీంతో ఇక హైదరాబాద్‌లో ఆక్రమణలపై హైడ్రా మరింద దూకుడు ప్రదర్శించనుంది. మూసీ పరివాహకం క్లీన్ కానుంది. అలాగే చెరువులకు విముక్తి దక్కనుంది.

# ఉప ఎన్నికలు వస్తే బిఆర్ఎస్‌దే విజయం

## పది నెలల్లోనే కాంగ్రెస్‌పై అసంతృప్తి

## మాజీమంత్రి వేముల ప్రశాంత రెడ్డి విమర్శలు



**తొలి సమయం నిజామాబాద్,సెప్టెంబర్11:** తెలంగాణ అభివృద్ధిని కాంక్షిస్తున్న ప్రజలు మరోమారు కెసిఆర్ సిఎం కావాలని కోరుకుంటున్నారని, ఉప ఎన్నికలు ఎప్పుడు జరిగినా బిఆర్ఎస్ విజయం తప్పదని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎమ్మెల్యేల అనర్హ ప్రకటిస్తే ఉప ఎన్నికలు ఖాయమని అన్నారు. అదే జరిగితే మళ్లీ బిఆర్ఎస్ అన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందని అన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. పదినెలల కాంగ్రెస్ పాలనతో ప్రజల్లో అప్పుడే నిరాశా నిస్పృహలు ఏర్పడ్డాయని మాజీమంత్రి అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలు రూపొందించారన్నారు. అవేవీ అమలు కావడం లేదన్నారు. వ్యవసాయాన్ని ఒక పండుగలుగా మార్చారన్నారు. ఉచితంగా గొర్రెలను పంపిణీ చేసి.. గొల్ల కురుమల సంక్షేమానికి కృషి చేశారని ప్రశంసించారు. మాంసం ఉత్పత్తిలోనూ తెలంగాణ నంబర్ వన్ గా ఉండేదన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలతో పాలన చేరువైందని, ప్రజల చెంతకే అభివృద్ధి, సంక్షేమం అందిందని పేర్కొన్నారు. కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి అన్నిహంగులతో కలెక్టరేట్లతో పాటు ఆఫీసు సముదాయాలను నిర్మించామన్నారు. కొత్త జిల్లాలతోపాటు అవసరమైన చోట రెవెన్యూ డివిజన్లు, మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసిన గొప్ప పాలనా దక్షకుడు కెసిఆర్ అని కొనియాడారు. వాటి ఫలాలు మన కండ్ల ముందు స్పష్టంగా కనిపిస్తున్నాయని, ప్రతి గ్రామం, పట్టణాలలో జరిగిన అభివృద్ధే ఇందుకు నిదర్శనమన్నారు. కానీ కాంగ్రెస్ పాలనలో ఇవేవీ కనిపించడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విమర్శలు తప్ప, నీటిని ఎత్తిపోసి వినియోగించుకునే ఆలోచనలు చేయడం లేదన్నారు. తెలంగాణకు ఎత్తిపోతలే శరణ్యమని అన్నారు. గత అరవై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీలేదని, ఇప్పుడు ఈ పదినెలల్లో మరోమారు అదే రుజువయ్యిందని వేముల అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి కండ్లముందు కనిపిస్తున్నదని చెప్పారు. ఉద్యమ కాలంలో ఇచ్చిన హామీ మేరకు నీళ్లు, నిధులు, నియామకాలు ఇక్కడి వారికి అందించడంలో సఫలీకృతు లయ్యారన్నారు. మూడున్నరేండ్లలో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి బీడు భూములకు గోదావరి జలాలను మళ్లించారన్నారు. మిషన్ భగీరథతో తాగునీటి కష్టాలు తీర్చారని చెప్పారు. సంక్షేమ ఫలాలు అందించడం తో పేదలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. ఉద్యోగాల భర్తీతో నిరుద్యోగ యువత ఆనందంగా ఉన్నదని చెప్పారు. పేదల అభ్యున్నతి కోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా, రైతాంగం మేలు కోసం రైతుబంధు, రైతుబీమా లాంటి స్కీంలను అమలు చేసామని పేర్కొన్నారు. కేసీఆర్ మన రాష్ట్రాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తయారు చేశారని, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉన్నదన్నారు. కానీ కాంగ్రెస్ తిరోగమన విధానాలు మనకు శాపంగా మారాయని అన్నారు. రుణమాఫీని కూడా సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు.

# తిరుమలలో సాధారణంగా రద్దీ

**తిరుమల,సెప్టెంబర్11:** తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగానే ఉంది. శ్రీవారి ఉచిత సర్వదర్శనానికి 6 గంటల సమయం పడుతోంది. ఉచిత సర్వదర్శనం కోసం 4 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. ఇక టైమ్ స్లాట్ దర్శనానికి 3 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉండగా.. శ్రీవారి దర్శనానికి 3 గంటల సమయం పడుతుంది. రూ. ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 2 గంటల సమయం పడుతుంది. మంగళవారం నాడు తిరుమల శ్రీవారిని 62,380 మంది భక్తులు దర్శించుకున్నారు. 21,405 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారి హుండీ ఆదాయం 3.95 కోట్లుగా ఉంది.

# గాల్లో దీపంలా తెలంగాణ విద్యావ్యవస్థ

## ఎక్స్‌లో పోస్ట్ చేసిన మాజీమంత్రి కెటిఆర్

**తొలి సమయం హైదరాబాద్,సెప్టెంబర్11:** కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ గాల్లో దీపంలా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సార్లు లేని బడులు, లెక్చరర్లు లేని కాలేజీలు, చివరకు చాక్‌పీసులు-డస్టర్లులేని స్కూళ్లు, అద్దె చెల్లించలేదని కాలేజీకి తాళాలు, రోడ్లపైకి విద్యార్థులు తెలంగాణలో కనిపిసు_న్నారని తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ ద్వారా కేటీఆర్ స్పందించారు. తెలంగా ణలో విద్యావ్యవస్థలో ఉన్న సమస్యలకు సంబంధించిన పలు వార్త కథనాలను షేర్ చేశారు. పాఠశాలలు ప్రారంభమై నెలలు గడుస్తున్నా గ్రాంట్స్ విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అని కేటీఆర్ విమర్శించారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101